# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : పొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 199 గురువారం 29 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


## కవిత ఒక ఆడపిల్ల.. ఆమెపై
# అంత కక్ష ఎందుకు?



హైదరాబాద్, (ఆగష్టు 28) : కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పులి మీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కవిత ఒక ఆడపిల్ల అని.. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు డిసైడ్ చేస్తాయని పేర్కొన్నారు. ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు అని కూనంనేని ప్రశ్నించారు. రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కేసీఆర్‌తో చూసుకోవాలని.. ఆమెపై రాజకీయం ఎందుకని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరా? అని కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు

మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటుకు
# కేంద్రం ఆమోదం



న్యూఢిల్లీ, (ఆగష్టు 28) : ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ. 25 వేల కోట్లతో ఆంధ్ర, తెలంగాణ, బిహార్, పంజాబ్, యూపీ, కేరళ తదితర రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. అందుకోసం రూ. 25 వేల కోట్లు ప్యాకేజీ కేటాయించేందుకు ఆమోద ముద్ర వేసింది. తద్వారా ఆయా రాష్ట్రాల్లో పారిశ్రామిక వృద్ధి, ఆర్థిక అభివృద్ధి గణనీయంగా పెరుగుతుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది. ఇక ఈ కొత్త ప్రాజెక్ట్‌ల ద్వారా రూ. 1.5 ట్రిలియన్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశాలున్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ ప్రణాళికలో భాగంగా గృహ, వాణిజ్య ప్రాంతాలతో

మిగతా 2లో...

## తెలంగాణ తల్లి దొరల కోటలో
# బంధీకావొద్దు

హైదరాబాద్, (ఆగష్టు 28) : ఇవాళ సెక్రటేరియెట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ భవన ప్రధాన ద్వారం సమీపంలో విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే నేడు భూమి పూజ సైతం నిర్వహించింది. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ

2లో



## కోల్‌కతా ఘటన
# భయానకం




## రాష్ట్రపతి తొలి స్పందన

న్యూఢిల్లీ, (ఆగష్టు 28) : కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారి స్పందించారు. ఈ

మిగతా 2లో...

## మనీలాండరింగ్ కేసుల్లోనూ
# బెయిల్ వర్తిస్తుంది
## సుప్రీం కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, (ఆగష్టు 28) : మనీలాండరింగ్ కేసుల్లోనూ బెయిల్ రూల్ వర్తిస్తుందని సుప్రీంకోర్టు బుధవారంనాడు స్పష్టత ఇచ్చింది. అక్రమ మైనింగ్ కేసులో జారాండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అనుచరుడు ప్రేమ్ ప్రకాష్ బెయిల్

2లో

# హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్, (ఆగష్టు 28) : హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన

మిగతా 2లో...






## బోనస్ చెల్లిస్తామన్న మాటను
# బోగస్ చేశారు

హైదరాబాద్, (ఆగష్టు 28) : ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చన్న రైతుల ఆశలు అడియాశలు

2లో



# రేపిస్టులకు మరణశిక్ష
## 10 రోజుల్లో బిల్లు

కోల్‌కతా, (ఆగష్టు 28) : పశ్చిమబెంగాల్‌లో ప్రశాంతతను తాము కోరుకుంటున్నామని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. తృణమూల్ ఛాత్ర పరిషత్ ఫౌండేషన్ డే సందర్భంగా బుధవారంనాడు కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, అత్యాచారాలకు పాల్పడే వారికి ఉరిశిక్ష పడాల్సిందేనన్నారు. వచ్చే వారంలోనే అసెంబ్లీ

మిగతా 2వ పేజీలో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## హరియాణా ఎన్నికలు, ప్రాంతీయ అస్తిత్వాలు

తెలుగుదేశం అధినేత నందమూరి తారకరామారావు 1987లో హరియాణాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి లోక్‌దళ్ ఘన విజయానికి తోడ్పడిన విషయం చరిత్ర పుటల్లో రికార్డు అయింది. ఆ ఎన్నికల్లో రైతు నాయకుడు దేవీలాల్ సారథ్యంలోని లోక్‌దళ్ – భారతీయ జనతా పార్టీతో కలిసి పోటీ చేసి 90 సీట్లలో 76 సీట్లు గెలుచుకుని ఘన విజయం సాధించింది. లోక్‌దళ్‌కు 60 సీట్లు రాగా, బీజేపీకి 16 సీట్లు లభించాయి. దాదాపు 37 సంవత్సరాల తర్వాత ఇప్పుడు జరుగుతున్న హరియాణా ఎన్నికల్లో దేవీలాల్ మునిమనుమడు, నాలుగోతరం నేత దుష్యంత్ చౌతాలా నేతృత్వంలోని జననాయక్ జనతా పార్టీ (జెజెపి) భవిష్యత్ ఏమిటో అక్టోబర్ 1న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు తేల్చనున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 15 శాతం ఓట్లు, 10 సీట్లు సాధించిన జెజెపి మూడునెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 0.87 శాతం ఓట్లు సాధించింది. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణాలోని 90 సీట్లలో బీజేపీ కేవలం 47 సీట్లు సాధించడంతో జెజెపి కీలక మద్దతు నిచ్చి ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసింది. అయిదు సంవత్సరాల తర్వాత ఇప్పుడు జెజెపిని ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు. 2020లో రైతుల ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు, మహిళా మల్లయోధుల నిరసన సమయంలోకూడా అధికారంతో అంటకాగడంతో జెజెపి ప్రజలకు దూరమైంది. లోక్‌సభ ఎన్నికల్లో గ్రామాల్లో ప్రజలు ఆ పార్టీని ప్రచారానికి కూడా అనుమతించలేదు. ఒకప్పుడు హరియాణా రాజకీయాలను శాసించిన దేవీలాల్ – చౌతాలా కుటుంబం ముక్కలుముక్కలై, వేర్వేరు పార్టీలుగా చీలి ఇప్పుడు అస్తిత్వ పరీక్షలో ఉన్నది. ఉనికిని కాపాడుకునేందుకు చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలోని ఆజాద్ సమాజ్ పార్టీతో కలిసి జెజెపి పోటీ చేస్తోంది. తద్వారా ఎంతో కొంత ఓటు బ్యాంకును నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. 'ప్రజల మనోభావాలు మేము అర్థం చేసుకోలేకపోయాం. అందుకే లోక్‌సభ ఎన్నికల్లో మూల్యం చెల్లించాం' అని దుష్యంత్ చౌతాలా ఒక ఇంటర్వ్యూలో అన్నారు. హరియాణాలో ప్రధాన పోటీ ఇప్పుడు కాంగ్రెస్– బీజేపీలకే పరిమితం కావడంతో తాను మరోసారి కింగ్ మేకర్ పాత్ర పోషిస్తాననే ఆశతో దుష్యంత్ ఉన్నారు. నిజానికి హరియాణాలో ప్రాంతీయ రాజకీయాలు 1967లోనే ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్‌లో ముఠా తగాదాలే ఈ ప్రాంతీయ పార్టీలకు కారణమయ్యాయి. 1967లో హరియాణా వికాస్ పార్టీ స్థాపించిన బీరేంద్ర సింగ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండవ ముఖ్యమంత్రిగా అధికారం చలాయించినప్పటికీ ఏడాది కూడా పాలించలేకపోయారు. ఆ తర్వాత నిలదొక్కుకోకపోవడంతో 1978లో తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు. ఆ తర్వాత భారతీయ క్రాంతిదళ్, హరియాణా వికాస్ పార్టీ, హరియాణా జనసభ వంటి నాలుగైదు ప్రాంతీయ పార్టీలు ఏర్పడినప్పటికీ పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కేవలం భారత జాతీయ లోక్‌దళ్ మాత్రమే చాలా కాలం హరియాణా రాజకీయాలను ప్రభావితం చేసింది. కాని ఈ పార్టీ ముక్కలై 2019లో జననాయక్ జనతా పార్టీ రూపంలో మిగిలింది. ఇప్పుడా పార్టీ కూడా కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నది. 1989 లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 85 సీట్లు సాధించినప్పటికీ బీజేపీ హరియాణాలో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. సుష్మాస్వరాజ్, సూరజ్‌భాను వంటి నేతలు కూడా పరాజయం పాలయ్యారు. 1991 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ దేశవ్యాప్తంగా 120 సీట్లు సాధించినప్పటికీ హరియాణాలో రెండు సీట్లు సాధించింది. దీనితో దేశవ్యాప్తంగా బీజేపీ పుంజుకోవాలంటే ప్రాంతీయ పార్టీల భుజాన ఎక్కడం తప్పదని గ్రహించింది. సరిగ్గా అదే సమయంలో నరేంద్రమోదీని పార్టీ ఇన్‌ఛార్జిగా బీజేపీ రంగంలోకి దించింది. అప్పటికి కాంగ్రెస్‌తో విభేదాల వల్ల బన్సీలాల్ హరియాణా వికాస్ పార్టీ పేరుతో స్వంత కుంపటిని ఏర్పాటు చేసుకుని 1991 ఎన్నికల్లో 5.35శాతం ఓట్లతో ఒక సీటును సాధించడం మోదీ దృష్టిని ఆకర్షించింది. మోదీ ప్రయోగం విజయవంతమై 1996 ఎన్నికల్లో హరియాణా వికాస్ పార్టీ–బీజేపీ కూటమి కలిసి 76 సీట్లను సాధించింది. 11 సీట్లతో బీజేపీ బన్సీలాల్ ప్రభుత్వానికి కీలక మద్దతును అందించింది. ఆసక్తికరమైన విషయం ఏమంటే బన్సీలాల్ ప్రభుత్వం దుష్పరిపాలన మూలంగా రెండేళ్లలోనే ప్రజాదరణ కోల్పోయింది. 1998 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీ 182 సీట్లను సాధించినప్పటికీ బీజేపీ, హెచ్‌విపి హరియాణాలో చెరొక సీటును మాత్రమే పొందాయి. దీనితో మోదీ చక్రం తిప్పి వెంటనే బన్సీలాల్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుని భారత జాతీయ లోక్‌దళ్ నేత దేవీలాల్ కుమారుడు ఓం ప్రకాశ్ చౌతాలాతో చేతులు కలిపారు. కేంద్రంలో ఏర్పడ్డ వాజపేయి తొలి ప్రభుత్వానికి నలుగురు ఎంపీలతో చౌతాలా మద్దతు నీయడమే ఇందుకు కారణం. ఆ తర్వాత బన్సీలాల్ గతిలేక మళ్లీ కాంగ్రెస్‌లో తన పార్టీని విలీనం చేశారు. 1999 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ వ్యూహం ఫలించి ఐఎన్‌ఎల్‌డి–బీజేపీ మొత్తం పది సీట్లను సాధించగలిగాయి. 2000 అసెంబ్లీ ఎన్నికల్లో ఐఎన్‌ఎల్‌డి స్వంతంగానే 62 సీట్లు సాధించడంతో బీజేపీ మద్దతు అవసరం లేకుండా పోయింది. అయినప్పటికీ బీజేపీ వెలుపలి నుంచి మద్దతునందించింది. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో భాగంగా మోదీ మళ్లీ గుజరాత్ రాజకీయాల్లో ప్రవేశించడం, వాజపేయి ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోవడం, కాంగ్రెస్ పుంజుకోవడంతో హరియాణా రాజకీయాలు బీజేపీ చేతుల్లోంచి జారిపోయాయి. 2005 నుంచి 2014 వరకు భూపీందర్ సింగ్ హుడా నేతృత్వంలో కాంగ్రెస్ సంపూర్ణ మెజారిటీతో అధికారం చలాయించింది. ఐఎన్‌ఎల్‌డి ప్రతిపక్ష స్థానంలో ఉండగా, బీజేపీ రెండు మూడు సీట్లతో మూడో స్థానంతో సరిపెట్టుకోవల్సి వచ్చింది.

## రేపిస్టులకు మరణశిక్ష.. 10 రోజుల్లో బిల్లు

సమావేశాలను ఏర్పాటు చేసి, రేపిస్టులకు మరణశిక్ష పడేలా 10 రోజుల్లో బిల్లును ఆమోదిస్తామని తెలిపారు. బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఆయన ఆమోదించకుంటే రాజ్‌భవన్ ఎదుట బైఠాయింపు చేపడతామని చెప్పారు. "బిల్లు ఆమోదించాల్సిందే. ఈసారి ఆయన (గవర్నర్) జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేరు" అని మమత స్పష్టం చేశారు.

ఆర్జీ కర్ డాక్టర్‌కు అంకితం..

"టీఎంసీ ఈవెంట్‌ను ఆర్‌జీ కర్ డాక్టర్‌కు అంకితం చేస్తున్నాం. మేము న్యాయం కోరుకుంటున్నాం. కానీ బీజేపీ ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది. వాళ్లు న్యాయం కోరుకోవడం లేదు. వాళ్లు కేవలం బెంగాల్‌ను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. బంద్‌కు మేము మద్దతివ్వం. బీజేపీ ఎన్నడూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కనీసం మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేయలేదు. 'నబన్నా అభియాన్ ర్యాలీ' ఫోటోలు చూశా. పరిస్థితిని సమర్థవంతంగా అదుపు చేసిన పోలీసులకు నేను సెల్యూట్ చేస్తున్నాను" అని సీఎం అన్నారు. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచార, హత్యా ఘటనతో ప్రమేయమున్న నిందితుడికి ఉరిశిక్ష పడాల్సిందేనని తాను పదేపదే చెబుతున్నట్టు తెలిపారు.

ఇంతకంటే పెద్ద నిరసన ఢిల్లీలో: అభిషేక్

కాగా, విద్యార్థుల నిరసన ర్యాలీపై పోలీసు చర్యకు నిరసనగా బీజేపీ 12 గంటల బంద్‌కు పిలుపునివ్వడంపై టీఎంసీ నేత, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ తీవ్ర స్థాయిలో తప్పుపట్టారు. ఢిల్లీలో ఇంతకంటే పెద్ద నిరసన చేపడతామని బీజేపీని హెచ్చరించారు. ఉన్నావో, హత్రాస్, బద్లాపూర్ ఘటనలు జరిగినప్పుడు ఆ పార్టీ ఏమైందని అడిగారు. మహిళా భద్రత గురించి మాట్లాడే హక్కు వీరికెక్కడిదని నిలదీశారు. బీజేపీ నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. బీజేపీ నిరసనలతో రోడ్లపైకి వచ్చిందని, అత్యాచార వ్యతిరేక బిల్లు తీసుకురమ్మని అమిత్‌షా, జేపీ నడ్డాను అడిగే దమ్ము వారికి ఉందా అని ప్రశ్నించారు. బీజేపీ అలాంటిదేదీ కోరుకోదని, ఎందుకంటే ఎక్కువ మంది రేపిస్టులు, గూండాలు, దుండగులు అక్కడే కనపడతారని విమర్శలు గుప్పించారు.

## కోల్‌కతా ఘటన భయానకం.. రాష్ట్రపతి తొలి స్పందన

ఘటన తనకు తీవ్ర ఆవేదనను, భయాన్ని కలిగించిందన్నారు. ఇక జరిగింది చాలు... అని పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ చెప్పారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని అన్నారు. అక్కాచెల్లెళ్లు, కుమార్తెలు ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదని చెప్పారు. "ఒకవైపు విద్యార్థులు, డాక్టర్లు, పౌరులు కోల్‌కతాలో నిరసనలు చేపడుతుంటే మరోవైపు నేరస్థులు మాత్రం స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారు. అకృత్యాలకు ఏ నాగరిక సమాజం కూడా తమ కూతుళ్లు, సోదరీమణులను బలి ఇవ్వదు. ఇలాంటి నీచమైన ఘటనల విషయంలో సమాజం తనను తాను ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిర్భయ ఘటన జరిగిన 12 ఏళ్ల కాలంలో సమాజం ఎన్నో అత్యాచార ఘటనలను మరిచిపోయింది. ఇటువంటి సామూహిక మతిమరుపు అసహ్యకరమైనది. గత తప్పులను ఎదుర్కొనేందుకు సమాజం భయపడుతోంది. కానీ ఇప్పుడు చరిత్రను సమూలంగా మార్చేందుకు సమయం ఆసన్నమైంది. సమగ్రమైన రీతిలో ఈ సమస్యను నిర్మూలించేందుకు ప్రయత్నిద్దాం" ఆమె పేర్కొన్నారు.

## మనీలాండరింగ్ కేసుల్లోనూ బెయిల్ వర్తిస్తుంది.. సుప్రీం కీలక వ్యాఖ్యలు

పిటిషన్‌పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం కింద నమోదైన కేసుల్లోనూ బెయిల్ అనేది నియమమని, జైలు మినహాయింపు అని న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఆగస్టు 9న ఇచ్చిన తీర్పును ధర్మాసనం ప్రస్తావిస్తూ, వ్యక్తి స్వేచ్ఛ అనేది నియమమని, దాన్ని కోల్పోవడం అనేది మినహాయింపుగానే ఉండాలని పేర్కొంది. ఒకవేళ ఆ స్వేచ్ఛను కోల్పోవాల్సి వస్తే అది కూడా చట్టబద్ధంగానే ఉండాలని తెలిపింది. ప్రేమ్ ప్రకాష్ కేసులో పిటిషన్‌దారు నేరం చేసినట్టు కానీ, బెయిలుపై బయటకు వస్తే సాక్ష్యలను ప్రభావితం చేస్తాడనేందుకు కానీ ప్రాథమిక ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. ఆయనకు బెయిలు మంజూరు చేస్తున్నట్టు తెలిపింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో మనీష్ సిసోడియాకు కూడా 17 నెలల జైలు నిర్బంధం అనంతరం ఈ నెల మొదట్లో కోర్టు బెయిలు ఇచ్చింది.

## హైడ్రాపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

స్పష్టం చేశారు. " ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు" అని హెచ్చరించారు. "హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చివేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచి. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు.

## నివాళులు అర్పించిన పోగుల



స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : ఘనపూర్ మండలంలో చాగల్ గ్రామంలో భాస్కుల కుమార్, రమేష్, రాజమౌళి తల్లి భాస్కుల రాజమ్మ (దవాఖాన)లో నిన్న సాయంత్రం మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 2.000 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసిన జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మాజీ స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘ%శీ% అధ్యక్షులు పోగుల సారంగపాణి, వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేపూరి కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఐలాపాక. శ్రీనివాస్ మాజీ వార్డ్ నెంబర్ భాస్కుల విక్రమ్ కడియం సోషల్ మీడియా ఇంచార్జ్ భాస్కుల సమ్మయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్న రాజేష్ ఇతర పార్టీ శ్రేణులు కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

కూడిన సగటు పారిశ్రామిక నగరాలు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ తయారీని పెంచడం, ఉపాధిని సృష్టించడం సాధ్యమని కేంద్ర ఆర్థికశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడి ఈ ఎన్నికల బరిలో దిగాయి. ఈ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కొలువు తీరింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. అందులోభాగంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధాని నరేంద్ర మోదీతోపాటు వివిధ శాఖల మంత్రులను సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా పలుమార్లు కలిసి విజ్ఞప్తిలు చేసిన సంగతి తెలిసిందే. అదీకాక కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పలు వరాలు ప్రకటించింది. అలాగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సైతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అంతేకాదు.. విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అండగా నిలబడతామంటూ ఆ వేళ.. మోదీ, షా ద్వయం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

## తెలంగాణ తల్లి దొరల కోటలో బందీకావొద్దు

తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి, మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

## కవిత ఒక ఆడపిల్ల.. ఆమెపై అంత కక్ష ఎందుకు?

కమ్యూనిస్టులు అని కూనంనేని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా చేస్తే ముస్లింలు వ్యతిరేకించరని తెలిపారు. హైదారాబాద్ జంట నగరాల పరిధిలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో వాటి లిస్ట్‌ను హైడ్రా విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కూనంనేని కోరారు. ఆర్ఎస్ఎస్ కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని చివరిలో కూనంనేని ప్రశంసించారు. మొత్తానికి కూనంనేని అయితే ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలైతే చేశారు. మిత్రపక్షంగా ఉండి కూడా విమర్శలు గుప్పించడం ఆసక్తికంగా మారింది.

## బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారు

చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారిందన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారా యణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు మంగళం పాడారని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# అంబేడ్కర్ వర్సిటీలో అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య

## - డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** డా. బీఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్, డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ , ఎస్అర్ అండ్ బిజిఎన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న, అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు. బుధవారం స్థానిక ఎస్.ఆర్. అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేడ్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెగ్యులర్ డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారులకు, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ నాక్ - ఎ గ్రేడ్ ని సాధించిందని ఆయన అన్నారు. డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ వృత్తుల్లో పనిచేస్తూ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు, ఫీజులు, కోర్సుల వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. www.braouonline.in లేదా www.braou.ac.inలో వివరాలు పొందవచ్చని ఆయన అన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు తెలిపారు. పూర్తి సమాచారం, సందేహాల నివృత్తి కోసం సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని ఆయన అన్నారు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయిన వారు 2015-16 నుంచి 2023-24 వరకు అడ్మిషన్లు పొంది ఉంటే వారు కూడా ఫీజులు చెల్లించేందుకు ఈనెల 31 వరకు గడువు ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అశ్వారావుపేట నియోజకవర్గం లో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :జిల్లా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి చంద్రుగొండ మండలంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటలకు అశ్వారావుపేటలో చెక్కులను అందజేస్తారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులతో లబ్ధి చేకూర్చనున్నారు. ఆ తర్వాత ఎంపీ రఘురాం రెడ్డి ఖమ్మంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులకు అందుబాటులో ఉంటారు.

# నాగరాజు ను పరామర్శించిన ఆర్జేసి కృష్ణ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : ఇటీవల కాలుకి గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజును ఎస్.బి. ఐ .టి., ఆర్జే సి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాయం జరిగిన తీరు ను అడిగి తెలుసు కున్నారు.గాయం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఎస్బి.ఎస్. ఐ.వాక చంద్ర శేఖర్ రావు,రంగా నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** :మంగళవారం నాడు మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను చిలుకూరు, మహాదేవపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, పతేపరపు సంగయ్య, ఐలూరి సత్యనారాయణ రెడ్డి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య పట్టణ కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి, ఎటికల కృష్ణారెడ్డి, రావిరాల సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి





**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి దగ్గర ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం రెండు ఢీకొని రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామ స్టేజ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో అదే గ్రామానికి చెందిన యువకులు మృతి చెందారు. బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడం తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. రోడ్డుపై గ్రామ ప్రజలు యువకులు ధర్నా నిర్వహించారు దాదాపు నాలుగు గంటల సేపు రాష్ట్ర నిర్వహించారు గ్రామస్థులు వివరాల ప్రకారం వనపర్తి డిపోకి చెందిన %ూ 32౦% 5577 ఆర్టిసి బస్సు వనపర్తి నుండి గణపురం మీదగా మహబూబ్ నగర్ క్రమంలో పామిరెడ్డిపల్లి పల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్, బోయ చందు %ూ 07 జుఖీ% 4528 ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వెళుతున్న ఆర్టిసి బస్సు ద్విచక్ర వాహనం ఢీ ఢీకొనడంతో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు . దీనితో గ్రామ ప్రజలు యువకులు కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నా రాస్తారోక నిర్వహించారు. వెంటనే వనపర్తి డిఎస్పి కొత్తకోట సిఐ పెద్దమందడి ఎస్ఐ పోలీస్ బృందం హుటా కొట్టిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు దాదాపు నాలుగు గంటల పైన రాస్తారు ఒక నిర్వహించారు. మృతుని కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు ప్రభుత్వం నుండి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని అన్ని విషయాలు తెలుసుకున్నారు ప్రభుత్వం నుండి మృతుని కుటుంబాలకు ఆదుకుంటామని వారు అన్నారు అదేవిధంగా ఆర్టీసీ కార్పొరేషన్ నుండి. ప్రైవేటు బస్సు ఓనర్ నుండి ఆదుకుంటామన్నారు. సంఘటన స్థలానికి వనపర్తి ఆర్డిఓ పద్మావతి చేరుకున్నారు ప్రభుత్వం నుండి ఆదుకుంటామన్నారు ఆయన కూడా మృతి కుటుంబాలు గ్రామ ప్రజలు రోడ్డుపై రాస్తారోక నిర్వహించారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి ఆదుకుంటామన్నారు గ్రామ నాయకులు మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి మాజీ సర్పంచ్ సిద్దయ్య శ్రీశైలం. యువకులు మృతుని కుటుంబాలలో ప్రభుత్వం నుండి మృతుని కుటుంబాలకు ఉద్యోగాలు ఇప్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు..

# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం,మల్లి బాబు





**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు** : కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలతో సహా రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా ఈరోజు 14 మందికి కళ్యాణ లక్ష్మి, 122 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, ఇంకా కొద్ది రోజులలో కొత్త రేషన్ కార్డులు, నూతన ఉద్యోగ నియామకాలు, ఇండ్లు లేని పేదలకు గృహ నిర్మాణాలను లాంటివి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలి అవినీతిమయం చేశారని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను సమర్ధంగా అమలు చేస్తోందని, రైతు రుణమాఫీ, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇంకా ఎన్నో భవిష్యత్తులో పథకాలు అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రజల నిజమైన బంగారు తెలంగాణ కల సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి ఎండివో రవీందర్, ఎస్ కే ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్,దమ్మాలపాటి సత్యం, పుచ్చకాయల వీరభద్రం గబ్రు నాయక్, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు, గోపిరెడ్డి, దేవుళ్ళ రామకృష్ణ గోపి చారి, బానోతు నరసింహ నాయక్,శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, మాలోత్ బావ్ సింగ్, మాలోత్ మోహన్ సత్తిబాబు అర్రెం రవి,దొడ్డ వేణు బట్టు రమేష్, మండల ఎస్సై సాయి, ఆ రైలు మండల అధికారులు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ


భీమవరం, : జనవిజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ గత 34 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ను రీజనల్ జాయింట్ డైరెక్టర్ మరియు పశ్చిమగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారిణి జి. నాగమణి గారు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక చేసే వివిధ కార్యక్రమాలను కొనియాడారు. చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు మాట్లాడుతూ ఈ చెకుముకి సైన్స్ సంబరాలు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన మరియు సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందిస్తుందని అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25న, మండల స్థాయి అక్టోబర్ ఒకటో తేదీన, జిల్లాస్థాయి అక్టోబర్ 27వ తేదీన మరియు రాష్ట్రస్థాయి నవంబర్ 9 మరియు 10 తేదీలలో నిర్వహిస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ గారు, జెవివి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చింతపల్లి ప్రసాదరావు జె రామ లక్ష్మణరావు, కోశాధికారి మల్లుల శ్రీనివాస్, జెవివి జిల్లా కార్యదర్శులు వై అజయ్ కుమార్, టి వెంకటేశ్వరరావు, ఏ జాన్సన్,పి. ఫణి రాజేష్, ఎస్. ప్రేమ రాజు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీమన్నారాయణ, ఎం.డి.ఎం కోఆర్డినేటర్ జి. చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : బీ.ఆర్.యస్ మాజీ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల-వెంకటకోటయ్య ల కుమార్తె వివాహం బుధవారం సాయంత్రం జరగనుండగా వారి నివాసానికి వెళ్లిన నామ నాగేశ్వరరావు వారి సతీమణి నామ చిన్నమ్మ పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షులు తెలిపారు. అలానే అక్కడ నుండి యస్.ఆర్ గార్డెన్స్ నందు జరుగుతున్న మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం గారి మనువడు వెంకటసాయి అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హెూటల్ యస్ పార్క్ నందు జరుగుతున్న వడ్లమూడి వెంకట్రావు, మాలతిల కుమార్తె అభినయ వివాహ నిశ్చితార్థ వేడుక కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన వెంట ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్, మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, అడ్వకేట్ పోట్ల మాధవరావు, కోలేటి ప్రభాకర్ రావు, నామ రామారావు, నామ సుధాకర్, రావూరి కోటేశ్వరరావు, రావూరి మాధవరావు , ఉన్నం అప్పారావు , నన్నక నాని , బిఆర్ఎస్ నాయకులు జొన్నలగడ్డ శ్రీధర్, గుడిబోయిన దర్గయ్య, శంకర్, కూరపాటి నరేందర్, మల్లేడు కృష్ణయ్య గౌర్రాజు శంకర్రావు, మోరంపూడి ప్రసాద్, నాగసాయి, నగేష్, పిల్లి చిన్ని కృష్ణ, లింగరాజు, దిశ కమిటీ మాజీ సభ్యులు చింతలచెర్వు లక్ష్మి, పార్టీ మహిళా నాయకులు సకీనా, చిత్తారు ఇందుమతి, నామ సేవాసమితి సభ్యులు పాల్వంచ రాజేష్ ,రేగళ్ల కృష్ణప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# మా వాటా మాకే అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన బిచ్చాల




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : బుధవారం ఖమ్మం కోర్టు ప్రాగణంలో సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమల రావు ఆధ్వర్యంలో మా వాటా మాకే అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన చేయాలని రాజ్యాంగబద్దంగా ఏ హక్కులకు నోచుకోక చట్టసభలలో ప్రాతినిధ్యాలు లేక దేశ జనభాలో సగానికి పైగా ఉన్న బి సి ల కు న్యాయం చేయాలని, బి సి లకు చట్ట సభలలో, స్థానిక సంస్థలలో , బి సి ల రిజర్వేషన్ ల పోరాటం కోసం బి సిల కు, తమకు రావలసిన రిజర్వేషన్ లు అందటం లేదని వాటి సాదన కోసం బి సి లు కృషి చేయాలని, తెలంగాణ ఉద్యమంలో బి సి పాత్ర మరవలేనిదని తెలంగాణ ఉద్యమకర్తలు కొండా లక్ష్మణ్ బాపూజీ, డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ లని, బిచ్చాల తిరుమల రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ళ శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాదులు మేకల సుగుణరావు, ఓరుగంటి శేషగిరిరావు, మధు, మలీదు నాగేశ్వరరావు, చింతల వెంకట్, ఆకుల శేఖర్ బాబు, సింగమ్ జనార్థన్, లింగయ్య, జి. వి. లక్ష్మీ నారాయణ, జి. వీరభద్రం,గాజుల అమర్ నాద్, సీనియర్ జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

## సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి

తెలంగాణ ముచ్చట్లు,జఫర్గడ్:రెండు లక్షల వరకు రుణమాఫీ ఏక కాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలులో అనేక నిబంధనలను విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శంకరయ్యకు అందజేశారు. అనంతరం గుండెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సోమయ్యమాట్లాడుతూ... రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకో ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని,తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఎన్నికలు నాడు ఏక కాలంలో రెండు లక్షలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి, రాష్ట్రంలో లక్షల మందిరైతులు ఉంటే కేవలం కొంత మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని, ఎలాంటి షరతులు




లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్చేశారు.లేనిపక్షంలో రాష్ట్రంలో రైతులందరూ ఏకం చేసిధర్నాలుచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, వేల్పుల రవి,నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శీను, గంగరాజు ,వేల్పుల రామన్న, అజయ్, ఎం.డి శంషోదీన్, వడ్లకొండ రాజు,వేల్పుల సంపత్ ,వేల్పుల చిన్న రాములు, పులిగిల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిని అక్రమించి గుడిసెలు వేశారు

- తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారు
- అన్ని హక్కులు ఉన్న నా భూమికి రక్షణ కల్పించాలి
- స్థానికేతరుల దాడులపై చర్యలు తీసుకోవాలి
- మీడియా సమావేశంలో భూ యజమాని వేజల్ల సురేష్ కుమార్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తన పట్టా భూమిలో గుడిసెలు వేసి తొలగించమంటే దౌర్జన్యం చేస్తున్నారని భూ యజమాని వేజల్ల సురేష్కుమార్ తెలిపారు. కొంత మంది పేదల ముసుగులో స్థానికేతర అరాచక శక్తులను పోగేసి పట్టా భూములు అక్రమిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు బుధవారం చేసిన విలేకరుల సమావేశంలో వెజల్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ.. తాను పోతుల వెంకటేశ్వర్లు, సీతయ్య అనే వ్యక్తుల నుంచి సర్వే నెం. 148లో మూడు ఎకరాల ఎనిమిది కుంటలు, సర్వే నెం.149లో ఐదు ఎకరాలను కొనుగోలు చేశానని చట్టబద్దంగా లే అవుట్ అనుమతులు తీసుకున్నానని ఇందుకు గాను రూ. 30లక్షలు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించానని ఆయన తెలిపారు. కొద్ది రోజులుగా భూ దాన్ ల్యాండ్ పేరుతో భూములు అక్రమించిన స్థానికేతరులు దానిని ఒక వ్యాపారంగా మార్చుకుని పక్కనే ఉన్న నా భూమిలో గుడిసెలు వేసి విక్రయిస్తూ తాను అడ్డుకుంటే అసాంఘిక శక్తులతో దాడులు చేయిస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు సార్లు నా వాహనాన్ని ధ్వంసం చేశారని చట్ట ప్రకారంగా ఆ భూమిపై అన్ని హక్కులు తనకు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎప్పుడో రద్దయినా భూదాన్ ట్రస్టు బోర్డు పేరుతో ఫోర్జరీ పట్టాలు సృష్టించి పేదల మాటున లక్షలు దోచుకునే కొందరు ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అధికారులు పూర్తి విచారణ చేసి తన భూమికి రక్షణ కల్పించాలని తనపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయస్థాన పరంగా భూమిపై అన్ని హక్కులు నాకే ఉన్నట్లు తీర్పునిచ్చారని ఈ తీర్పును అమలు చేయాల్సిన బాధ్యత స్థానిక రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని తక్షణం నా పట్టా భూమిలో వేసిన గుడిసెలను తొలగించి నాకు న్యాయం చేయాలని సురేష్కుమార్ కోరారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా తాను ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఇకనైనా పోలీస్, రెవెన్యూ అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో దిరిశాల వెంకటేశ్వరరావు, బండి జయకిషోర్ పాల్గొన్నారు.

# అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై నిలబడాలి





వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు. మంగళవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని, ఏ సమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధార పడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏవైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిధిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవసరం ఉందని ఆర్.ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు. ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు అక్కరలేని విగ్రహాలను తొలగిస్తాం : మరోమారు హెచ్చరించిన కెటిఆర్

హైదరాబాద్,ఆగస్ట్28తెలంగాణ ముచ్చట్లు : సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తామని స్పష్టం చేశారు. కాగా, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపైనా కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో కొనసాగుతున్న చర్చలు

## - పంచాయతీ ఎన్నికలపై యువత ఆసక్తి
## - వెల్టూర్ లో పెరుగుతున్న ఆశావాహులు




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో రాజకీయ నాయకులు, యువత ప్రజాసేవపై ఆసక్తి ఉన్న వారి దృష్టి పంచాయతీ ఎన్నికలపై పడింది. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎలాగైనా సర్పంచి పదవి దక్కించుకోవాలని ఆశతో ఆశావాహులు ఉన్నట్టు తెలుస్తుంది. పెద్దమందడి మండలంలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీ వెల్టూర్ గ్రామం కావడంతో ముఖ్యంగా గ్రామంలో ఈ పంచాయతీ ఎన్నికలపై యువత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్రామంలో ఎవరికి వారు సర్పంచ్ గా నిలబడాలని అనుకుంటున్నారు. పెద్ద గ్రామ పంచాయతీ కావడంతో ఆశావాహులు కూడా అదే స్థాయిలో ఉన్నారు. దాదాపు 15-20 మంది ఆశావాహులు ఉన్నట్లు గ్రామస్తులు అనుకుంటున్నారు. కొందరు యువకులు లక్షలు ఖర్చయినా పర్వాలేదు సర్పంచిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని గ్రామంలో చర్చించుకుంటున్నారు. కానీ గ్రామంలోని ప్రజలు మాత్రం ఎవరికీ పట్టం కడతారో ఆసక్తికరంగా మారింది. గతంలో మాదిరిగా గ్రామంలో ఏకీగ్రీవం కాకుండా ఎన్నికల నిర్వహించాలని మెజారిటీ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తుంది. ముఖ్యంగా బ్రోకరిజం, ఇసుక మాఫియా, పంచాయతీ సెటిల్మెంట్ చేస్తూ లబ్ధి పొందే వారు కాకుండా... గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే వారికి అవకాశం కల్పించాలని చూస్తున్నారు. మరోపక్క యువత వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికి ఈ ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగుతుందా లేదా అని ఆసక్తికరంగా మారింది. గ్రామంలో సర్పంచ్ పదవికి చాలా కాలంగా ఎస్సీలకు రిజర్వేషన్ రాకపోవడంతో ఎస్సీలు ఈసారి తప్పకుండా రిజర్వేషన్ మాకె వస్తుందని ఆశిస్తున్నారు. ఎస్సీలకు గనుక రిజర్వేషన్ వస్తే సర్పంచ్ పదవికి పోటీ చేసి తమదైన ముద్ర వేయాలని భావిస్తున్నారు. ఏది ఏమైనా గ్రామంలో రిజర్వేషన్ ఎవరికి వస్తుందని ఉత్కంఠ నెలకొంది. ఈ పరిణామాలు అన్నిటిని యువత క్షుణంగా పరిశీలిస్తూ తప్పకుండా ఈసారి యువత ముందుంటుందని చెప్పకనే చెబుతున్నారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో రాజకీయ వాతావరణం కనపడుతుంది. గ్రామంలో గతంలో సర్పంచ్ గా కొనసాగిన వారిని మరోసారి గెలిపించుకునేందుకు గ్రామ ప్రజలు ఆసక్తిగా లేనట్టు తెలుస్తుంది. వెల్టూర్ గ్రామంలో ఈసారి సర్పంచ్ పదవి ఎవరికి దక్కుతుంది అనేది అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు తప్పకుండా పరిశ్రమల యాజమాన్యాలు అమలు చేయాలి

## - :జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
## - పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్లాన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సిద్ధంగా ఉండాలి: జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు :పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు తప్పకుండా పరిశ్రమల యాజమాన్యాలు అమలు చేయాలని, పరిశ్రమల్లో సెక్యూరిటీ ప్లాన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ హజర్డ్స్ పరిశ్రమల ప్రతినిధులతో, పరిశ్రమల శాఖ, పోలీస్ తదితర సంబంధిత శాఖలతో కలెక్టర్ మరియు ఎస్పీ సంయుక్త సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశ్రమలకు పెద్ద పీట వేస్తున్నారని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ సమావేశం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ మధ్యనే మన జిల్లాలో 3 మంది వేర్వేరు పరిశ్రమల్లో వివిధ కారణాల వలన ప్రమాదం బారిన పడి చనిపోవడం జరిగిందనీ, దురదృష్ట సంఘటన అని అన్నారు. పరిశ్రమల్లో ఏదైనా ప్రమాదం జరిగిన సందర్భాల్లో ఆలస్యంగా జిల్లా యంత్రాంగానికి సమాచారం అందుతోంది అని, అలా కాకుండా సంఘటన జరిగిన వెంటనే సమాచారం అందిస్తే జిల్లా యంత్రాంగం నుండి తగు చర్యలు చేపట్టడం ద్వారా అపాయం తీవ్రత తగ్గే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 12 %హీూ౦-ూ% (అత్యంత ప్రమాదకర) కేటగిరీలో, 107 %హీూ౦-దీ%1 మరియు %హీూ౦-దీ%2 కేటగిరీలో పరిశ్రమలు ఉన్నాయని తెలిపారు. పలు పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నందు గుర్తించి సూచించిన భద్రతా లోపాల మేరకు సంబంధిత పరిశ్రమలు సరిచేసుకుని భద్రత ప్రమాణాలు పక్కా గా అమలయ్యేలా యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే పరిశ్రమల వద్ద సేఫ్టీ ఆడిట్ జరిగిందనీ ప్రస్ఫుటంగా కనిపించేలా తేదీ, సంవత్సరం వివరాలు ప్రదర్శించాలని అన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు వారి విధులకు సంబంధించి అలాగే ఉద్యోగ రీత్యా వారి పనిలో రిస్క్ అంశాలపై అవగాహన, శిక్షణ ఎప్పటికప్పుడు కల్పించాలని సూచించారు. పరిశ్రమలకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద పీట వేస్తూ పారిశ్రామిక వేత్తలకు సహృద్భావ వాతావరణం కల్పిస్తూ వాటి విస్తరణకు చర్యలు చేపడుతున్నారని అన్నారు. పరిశ్రమల్లో పని చేసే కార్మికులు, ఉద్యోగుల భద్రత కూడా అత్యంత ముఖ్యమని అన్నారు. పరిశ్రమల్లో క్వాలిఫైడ్, సర్టిఫైడ్,సేఫ్టీ ఆఫీసర్ లను తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల్లో గత కొన్ని రోజుల కిందట జరిగిన ప్రమాద ఘటనలను ఇతర పరిశ్రమలతో షేర్ చేసుకోవడం ద్వారా అప్రమత్తం అయ్యేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్న అంశం స్వాగతించదగిందని అన్నారు. ప్రతి పరిశ్రమల్లో రెండు నెలలకు ఒకసారి తప్పకుండా ఫైర్ మాక్ డ్రిల్ చేయాలని, అలాగే ఒక మాక్ డ్రిల్ ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ పై ఆరు నెలలకు ఒకసారి జనవరి మరియు జూలై నెలలలో డైరెక్టరేట్ ఆఫ్ ఫ్యాక్టరీలు వారి మార్గదర్శకాల మేరకు తప్పక నిర్వహించాలని సూచించారు. గౌ. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు బిజినెస్ ఫ్రెండ్లీ, ఇండస్ట్రియల్ ఫ్రెండ్లీ గా అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన టెక్నికల్ నైపుణ్యం యువతకు అందుబాటులో ఉండేలా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ గత కొంత కాలంలో పలు పరిశ్రమల్లో జరిగిన ప్రమాద సంఘటనల నేపథ్యంలో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు చేయాలని, అలాగే విపత్కర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ ప్లాన్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎంట్రీ, ఎగ్జిట్, హాస్పిటల్, ట్రాన్స్పోర్ట్ అంశాలు ప్రణాలికలు ఉండాలని సూచించారు. హజార్డస్ పరిశ్రమలు, వారి సెక్యూరిటీ ప్లాన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ బ్లూ ప్రింట్ రెవెన్యూ, పోలీస్ యంత్రాంగానికి అందుబాటులో ఉంచాలని, తద్వారా అపాయకర పరిస్థితుల్లో రెస్క్యూ కొరకు త్వరితగతిన చర్యలు చేపట్టడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరిస్ రామకృష్ణ రెడ్డి వివరిస్తూ.. దాదాపు అన్ని పరిశ్రమలు తనిఖీ చేశామని భద్రత ప్రమాణాలకు సంబంధించిన నోటీస్ లు పలు పరిశ్రమలకు ఇవ్వడం జరిగిందని, సదరు పరిశ్రమలు లోపాలు సరిచేసుకుని రిపోర్ట్ చేశారని తెలుపుతూ, పరిశ్రమలు తప్పకుండా భద్రత ప్రమాణాలు అమలులో ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిశ్రమల్లో అందుబాటులో ఉన్న రెస్క్యూ పరికరాలు ఎప్పటికప్పుడు పనితీరు చెక్ చేసుకోవాలని, ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు జిల్లా కేంద్రం నుండి రెస్క్యూ పరికరాలు వచ్చే లోపు, దానికి దగ్గరలోని పరిశ్రమలలోని సహాయక మెటీరియల్ అందుబాటులో ఉంటే వాటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సహకరించాలని తెలిపారు. పిసిబి అధికారి మదనగోపాల్ మాట్లాడుతూ రియాక్టర్ లు, బాయిలర్ లు తదితరాలు అపాయకరమైన వాటిని, వాటి ప్రెషర్ వాల్వ్, సక్రమంగా వాటి లెవెల్స్ పై అవగాహన కలిగి ఉండి సక్రమంగా ఆపరేట్ చేయకుంటే అవి పేలడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి రమణయ్య మాట్లాడుతూ పరిశ్రమల్లో అక్కడ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బందికి అక్కడ జరుగుతున్న ప్రాసెస్ పై అవగాహన కలిగి, టెక్నికల్ పారామీటర్ లపై అవగాహన కలిగి ఉండాలని, ఎగ్జిట్, ఎంట్రీలు, ఫైర్ ఫైటింగ్ పరికరాలు పనిచేసే స్థితిలో పక్కాగా ఉండాలని సూచించారు. వరప్రసాద్ రావు బాయిలర్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బాయిలర్ యూనిట్ల పరీక్షలు సంవత్సరానికి ఒకసారి రెన్యువల్ చేస్తున్నామని తెలిపారు. అమర్ రాజ కంపెనీ వారు అత్యాధునిక ఫైర్ ఫైటింగ్ యూనిట్లు త్వరలోనే రెండు నెలల్లో అందుబాటులో రానున్నాయని, ఇతర పరిశ్రమల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే వారి అగ్నిమాపక పరికరాలను వాడడానికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారిని కలెక్టర్ అభినందించారు. పలు పరిశ్రమల ప్రతినిధులు మాట్లాడుతూ వారు ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. అలాగే కొన్ని పరిశ్రమలకు అప్రోచ్ రహదారులు సరిగాలేవని, మంచి రహదారి కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని కోరారు. పరిశ్రమల ప్రోత్సాహకాలు అందేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, జిల్లా పరిశ్రమల శాఖ ఇంఛార్జి అధికారి రామ్మూర్తి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకృష్ణ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ మదన్ మోహన్, పలు పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం అన్ని మతాలకు నిలయం

## - సీఐ జి వేణు - శాంతియుత వాతావరణం లో పండుగలు జరిగించుకోవాలి - నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదు - భారత దేశం అన్ని మతాలకు నిలయం - ప్రతి మతాన్ని అందరూ గౌరవించాలి - వినాయక చవితి పండుగకు నిబంధనల ప్రకారం హైందవ సహోదరులు అందరు సహకరించాలి





స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : వచ్చే నెలలో వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని స్థానిక స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ నందు సిఐ. జి. వేణు, స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబంధించిన హిందువులు ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ భారతదేశంలో అన్ని మతాలకు నిలయం కాబట్టి ప్రతి ఒక్కరు అన్ని మతాలను గౌరవిస్తూ వారి వారి సాంప్రదాయాలలో పండుగలు ప్రతి ఒక్కరు గౌరవించాలని ముందు జరగబోయే పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిబంధనలకు అనుకూలంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోని, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా గణపతి మండపాల విషయాలలో ఖచ్చితమైన పర్మిషన్లు తీసుకోవాలని ప్రతి ఒక్కరు పాటించాలని దీనికి అన్ని మతాలవారు మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు రహమతుల్లా, మహమ్మద్ సమీర్, ఎండి దస్తగిరి మసూక్. పాస్టర్ తాటికొండ బాలస్వామి, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు దేవవరం, సింగపురం రాజు, సింగపురం నాగయ్య జీడి రమేష్, మద్దపురం కిషోర్, తాటికొండ వెంకటస్వామి, సత్యనారాయణ రెడ్డి, రాజేష్, రాజు. పాల్గొన్నారు.

# బలహీన వర్గాలకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలు నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం, తెలంగాణ ముచ్చట్లు, ఆగస్టు 28 : షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను నిష్పక్షపాతంగా పూర్తిస్థాయిలో అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతంఎస్టీలకు వ్యయానికి సంబంధించినశాతంఖర్చు చేసేలా చూడాలని అధికారులకు సూచించా రు. జిల్లాస్థాయి అధికారులు ప్రతి ఒక్కరూ ప్రణాళికతో కూడిన కార్యచరణ రూపొందించుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల పనులన్నీ సకాలంలోపూర్తిచేసిలబ్ధిదారులకు లబ్ధిఅందేలాచూడాలన్నారు.

క్షేత్ర స్థాయిలో ప్రభుత్వం పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా చూడాలని, తద్వారా ప్రతిఒక్కరికి న్యాయం చేసిన వారం అవుతామన్నారు. మండ ల, జిల్లా స్థాయిలో మన లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని చెప్పడం జరుగుతున్నదని, అలాకాకుండా ప్రభుత్వ పథకాలు ఎస్సీ, ఎస్టీ దిగువ స్థాయి వరకు వెళ్లాలని తెలిపారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల పథకాలపై ఎంత ఇంతవరకు లబ్ధిదారులకు చేరినవోహానివేదికలు తయారుచేసి అందించాలని ఆదేశించారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో దయాకర్ రెడ్డి పర్యటన







ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష ఫైనాన్స్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదేవిధంగా మమతా రోడ్ లోని కాకతీయ పాఠశాలలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి లో జరిగిన ఆధారపు రమేష్ కుమారుని వివాహానికి, గోళ్ళపాడు గ్రామంలో జరిగిన గార్ల లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. కూసుమంచి మండలంలో జరిగిన కాంపాటి కోటయ్య కుమారుని వివాహ నిశ్చితార్థానికి, పోలంపల్లి ఉప్పలయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. చేగొమ్మలో కొండపర్తి సురేష్ పెదనాన్న దశదిన కర్మలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల యందు పనిచేస్తున్న సిబ్బందికి క్రీడా పోటీలు






ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :బుధవారం సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మం నందు రాష్ట్ర క్రీడల శాఖ ఆదేశాలమేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆద్వర్యంలో ఈ నెల 29, గురువారం హాకీ లెజెండ్ "శ్రీ మేజర్ ధ్యాన్ చంద్" జన్మదిన కార్యక్రమాన్ని పురస్కరించుకొని " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల యందు పనిచేస్తున్న సిబ్బందికి 13 క్రీడాంశాలలో పురుషులు, మహిళలకు పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా యువజన, క్రీడల అధికారి, తుంబూరు సునీల్ రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టీఎన్జివోస్ అడ్ హాక్ కమిటి వైస్ చైర్మన్ శ్రీనివాసరావు, నాల్గో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు బిక్కు, కోచ్ లు యం.డి. గౌస్, యం.డి. అక్బర్ అలీ, యం.డి. మతిన్, పరిపూర్ణ చారి, సురేష్, సాంబ మూర్తి, హరీష్, కైలాష్, జైనబ్ తస్లిం, చంద్రకాంత్, నగేష్, జిల్లా యువజన క్రీడల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలకు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళలు, పురుషులు, 500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. గురువారం " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా బుధ, గురువారాల్లో జరుగు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుంది.

# నాణ్యతను తనిఖీ చేసి, నివేదికను సమర్పించాలి

## -అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :జిల్లాలో చేపడుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయాలని, పాఠశాలలో వసతులు, భోజన నాణ్యతను తనిఖీ చేసి, నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులతో వసతులు, మెనూ ప్రకారం భోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్య, నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు, ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నట్లు ఆయన అన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# తాగి వాహనం నడిపితే ఇకపై జైలుకే..

తిరుపతి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు : డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 26 మంది నిందితులకు ఒక్కొక్కరికి రూ.10,000/- ల చొప్పున మొత్తం రూ.2,60,000/- ల జరిమానా.. ఇందులో 9 మంది డ్రైవర్లకు జరిమానా తో పాటు జైలు శిక్షను విధించిన 4వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి జడ్జి గ్రంధి శ్రీనివాస్ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు నమోదు చేశారు. సుమారు 26 మందిపై కేసులు నమోదు చేశారు ఇందులో పట్టుపడిన ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి వారు ముందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున 26 మందికి మొత్తం 2,60,000/- జరిమానావిధించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం కార్పొరేషన్‌లో బుధవారం నాడు జరిగిన పలు వివాహ శుభకార్యాలకు బి.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా, ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్‌కు చెందిన వేముల రవికుమార్ కుమారుడు వివాహ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా, మాజీ ఎంపీ నామ వారి స్వగృహంకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్వర్ణభారతి కళ్యాణ మండపంలో జరుగుతున్న ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడు నిర్మల వెంకట కోటయ్య కుమార్తె, బలపాల గ్రామ వాస్తవ్యులు హరినాథ్ బాబు కుమారుడి వివాహ వేడుకకు నామ నాగేశ్వరరావు వారి సతీమణి చిన్నమ్మ తో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలానే ఖమ్మం కార్పొరేషన్ బైపాస్ రోడ్‌లో వాసిరెడ్డి కళ్యాణ మండపంలో జరుగుతున్న పారా శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అలానే దొరేపల్లి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న బొల్లెపల్లి కృష్ణవేణి కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గుడ్డూరి రామాజ్యోతి, రఘు కుమార్ కుమార్తె వివాహానికి , వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న పారా శ్రీనివాసరావు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

**చిన్నారికి మాజీ ఎంపీ నామ దీవెనలు**

ఖమ్మం నగరం లోని గొరిల్లా పార్క్ నందు జరుగుతున్న ప్రముఖ న్యాయవాది పొట్ల మాధవరావు మనుమరాలు మొదటి పుట్టిన రోజు వేడుకకు నామ నాగేశ్వరరావు వారి సతీమణి చిన్నమ్మ తో కలసి హాజరై చిన్నారిని దీవించారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో పాటుగా ఆనందం, విజయాలతో కూడిన మంచి భవిష్యత్ ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో నామ సోదరులు నామ రామారావు, కృష్ణకుమారి, నామ సీతయ్య, భువనేశ్వరి దంపతులతో పాటుగా పార్టీ నాయకులు కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, రాకేష్, రమణ , పూర్ణ , అంబటి మాధవ్, ఆరెంపుల వీరభద్రం, ముదిరాజ్ శ్రీనివాస్, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో నేడు జాతీయ స్థాయి ఆర్థిక సదస్సు

## -సర్క్యులర్ ఎకానమీ - పాలసీ టు ఇంప్లిమెంటేషన్ పేరుతో వర్క్ షాప్

## -నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్టణం, తెలంగాణ ముచ్చట్లు : విశాఖపట్టణం వేదికగా గురువారం (29న) సర్క్యులర్ ఎకానమీ - పాలసీ టు ఇంప్లిమెంటేషన్ పేరుతో జాతీయ స్థాయి వర్క్ షాప్ జరుగుతుందని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. సెమినార్ లో వివిధ రంగాల నిపుణులు, సంస్థల ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సుమారు 150 మంది భాగస్వామ్యం అవుతారని వెల్లడించారు. సదస్సు స్థానిక నోవాటెల్ హోటల్ లోఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరుగుతుందని తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ %డ% క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ %డ% క్లైమేట్ చేంజ్ అదనపు కార్యదర్శి నరేష్ పాల్ గాంగ్వార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(పర్యావరణం, అటవీ, సైన్స్ %డ% టెక్నాలజీ) అనంత రాము తదితరుల అధ్యక్షతన సదస్సు కొనసాగుతుందని వివరించారు. కావున ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, జాగురూతక వహించాలని బుధవారం ఉదయం స్థానిక నోవాటెల్ వి-ఫంక్షన్ హాలులో జేసీ కె. మయూర్ అశోక్ తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో సెమినార్ నిర్వహణ, ఇతర కార్యకలాపాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన సెమినార్ కావున అందరూ అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. దేశం నలుమూలల నుంచి వచ్చే అతిథులకు, వివిధ రంగాల నిపుణులకు సంప్రదాయ బద్ధంగా ఆహ్వానం తెలపాలన్నారు. ఈ క్రమంలో అక్కడకు చేరుకున్నఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి(పర్యావరణం, అటవీ, సైన్స్ %డ% టెక్నాలజీ) అనంత రాము అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తేదీన వన మహోత్సవం

- లక్ష మొక్కలు నాటే దిశగా కార్యాచరణ
- ప్రతి గ్రామంలో 200 మొక్కలు నాటే కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీన నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమంలో లక్ష మొక్కలు నాటేందుకు సిద్ధం చేసిన కార్యాచరణ ను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వన మహోత్సవ కార్యక్రమంపై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30 వ తేదీన జిల్లాలోని ప్రతి గ్రామంలోను 200 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఒక్కరోజులోని లక్ష ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో ఏలూరు జిల్లాలోని శనివారపుపేట, తడికలపూడి, నామవరం, ఫాతిమాపురం, బుట్టాయిగూడెం, మర్లగూడెం, ఉంగుటూరు, వెంకట్రామన్నగూడెం 8 నర్సరీల నుంచి లక్ష మొక్కలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలతోపాటు స్వచ్ఛంధ సంస్థలు, రాజకీయ వేత్తలు, విద్యా సంస్థలు, తదితర సభ్యులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలోను ఇంటింటికి ఒకమొక్క నాటే విధంగా అలాగే పాఠశాల ఆవరణలో రోడ్డుకి ఇరువైపులా పరిశ్రమల వద్ద తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆర్బిఐ క్విజ్ పోటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొనాలి

- క్విజ్ పోటీల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి




ఏలూరు, తెలంగాణ ముచ్చట్లు : భారతీయ రిజ్వర్ బ్యాంక్ క్విజ్ పోటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. బుధవారం స్ధానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ 90 సంవత్సరాలు పూర్తిచేసుకున్న నేపధ్యంలో నిర్వహిస్తున్న ఆన్ లైన్ లో క్విజ్ పోటీలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో కూడా డిగ్రీ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవచ్చని పిలుపునిచ్చారు. ఒక కళాశాల నుండి ఎంతమంది విద్యార్థులైనా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బాధ్యతాయుతమైన ఆర్థిక ప్రవర్తనను పెంపొందించుకోవడానికి యువతను ప్రోత్సహించడం, దాని ప్రజా అవగాహన ప్రచారాల ద్వారా డిజిటల్ ఫైనాన్షియల్ ఉత్పత్తులను సురక్షితమైన వినియోగానికి అలవాటు పడేలా చేయడం ఈ క్విజ్ ఉద్దేశ్యమన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజరు డి నీలాద్రి మాట్లాడుతూ ఏ కళాశాల నుండైనా విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. https://www.rbi90quiz.in పేర్కొన్న వెబ్ సైట్ లో ప్రతి ఒక్కరు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఇద్దరు విద్యార్థులు ఒక టీమ్ గా ఏర్పడి క్విజ్ పోటీలలో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. పోటీలో పాల్గొనే విద్యార్థులకు వయోపరిమితి 25 సంవత్సరాలు మించి ఉండకూడదన్నారు. 01.09.1999 తారీఖున లేదా ఆ తర్వాత పుట్టిన వారికి మాత్రమే ఈ అవకాశమన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి కింద రూ. 2 లక్షలు, రెండవ బహుమతి కింద రూ. 1.5 లక్షలు, మూడవ బహుమతి లక్ష రూపాయలు ఉంటుందన్నారు. అలాగే జోనల్ స్ధాయిలో మొదటి బహుమతి కింద రూ. 5 లక్షలు, రెండవ బహుమతి కింద రూ.4 లక్షలు, మూడవ బహుమతి రూ. 3 లక్షలు ఉంటుందన్నారు. జాతీయ ఫైనల్ పోటీల్లో మొదటి బహుమతి కింద రూ. 10 లక్షలు, రెండవ బహుమతి కింద రూ.8 లక్షలు, మూడవ బహుమతి రూ. 6 లక్షలు ఉంటుందని తెలిపారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ లను సెప్టెంబర్ 17వ తేదీ లోపు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. దరఖాస్తు రిజిస్ట్రేషన్ కొరకు ఎటువంటి రుసుమును చెల్లించవలసిన అవసరం లేదని పూర్తి ఉచితమని తెలుపుతూ, ఈ అవకాశాన్ని డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

# వనమహోత్సవం 2024 పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్





తిరుపతి, తెలంగాణ ముచ్చట్లు : ఈనెల 30వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా అటవీ శాఖ అధికారి సతీశ్ రెడ్డి మరియు సంబంధిత అధికారులతో కలిసి వన మహోత్సవ కరపత్రాలు మరియు వన మహోత్సవం 2024 పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు కలెక్టర్ వన మహోత్సవం 2024 కరపత్రాలు మరియు పోస్టర్ ను సంబంధిత అటవీ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంకిత భావంతో హరితాంధ్ర ప్రదేశ్ కు కంకణ బద్ధులై ఈనెల 30వ తారీఖున రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నారని తెలిపారు. హరితాంధ్ర కోసం అడుగేద్దాం ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం అనే నినాదంతో ప్రతి ఒకరు హరిత యజ్ఞంలో పాలు పంచుకోవాలని, మన రాష్ట్రాన్ని, జిల్లాను, ప్రతి ఊరును పచ్చదనంతో కళకళ లాడేలా విరివిగా మొక్కలు నాటేలా కంకణ బద్ధులవుదాం అని యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అటవీ అధికారి సామాజిక అటవీ విభాగం తిరుపతి ధర్మరాజు, ఫారెస్ట్ రేంజ్ అధికారిణి పీ. మాధవి తదితర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశిత భద్రత ప్రమాణాలను నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఖచ్చితంగా పాటించాలి






గుంటూరు, తెలంగాణ ముచ్చట్లు :జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాలు నివారించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిర్దేశిత భద్రత ప్రమాణాలను నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ పరిశ్రమల యాజమాన్యాలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ జిల్లాలోని హాజర్డ్ కేటగిరిలోని పరిశ్రమలలో భద్రత ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు, హాజర్డ్ కేటగిరిలోని పరిశ్రమల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో హాజర్డ్ కేటగిరిలో ఉన్న 22 పరిశ్రమలలో జిల్లా స్థాయి కమిటీ నిర్వహించిన సేఫ్టీ ఆడిట్ లో బాయిలర్స్, పీసీబీ, విద్యుత్, ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ అధికారులు గుర్తించిన అంశాలను, పరిశ్రమల యాజమాన్యాలకు అందించిన ఇతర సూచనలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలోని హజర్డ్ కేటగిరిలోని పరిశ్రమల కార్యకలాపాలు పాటిస్తున్న భద్రత చర్యలను యాజమాన్యాలు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల హాజర్డ్ కేటగిరి పరిశ్రమలలో జరుగుతున్న ప్రమాద సంఘటన నేపథ్యంలో జిల్లాలోని పరిశ్రమలలో కార్మికుల రక్షణకు సంబంధించి భద్రత ఏర్పాట్లు పరిశీలించటం జరుగుతుందన్నారు. ప్రమాదకర రసాయనాలు, గ్యాస్ లు వినియోగించే పరిశ్రమలు సంబంధిత యంత్రాల నిర్వహణను నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నిర్లక్ష్యం లేకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రమాదాల నివారణకు నిర్దేశించిన ఎస్ఓపీ ప్రకారం అన్ని ముందస్తు జాగత్తలు, ఏర్పాట్లు చేసి సంబంధిత శాఖల నుంచి నిరభ్యంతర అనుమతులు పొందాలన్నారు. ప్రమాదకర కేటగిరిలోని పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు తప్పని సరిగా పూర్తి స్థాయిలో వ్యక్తిగత భద్రత కిట్లు అందించాలన్నారు. ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా మాక్ డ్రిల్స్, సేఫ్టీ సమావేశాలు తరుచు నిర్వహించాలన్నారు. పరిశ్రమలలో అంతర్గతంగా సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి భద్రత చర్యలను పర్యవేక్షించాలన్నారు. కార్మికులలో సేఫ్టీ కల్చర్ అలవర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. పరిశ్రమలలో భద్రత పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా వినియోగిస్తున్న యంత్రాల సామర్థ్యాన్ని తనిఖీలు నిర్వహించటంతో పాటు నూతన యంత్రాలలో పాటించాల్సిన భద్రత చర్యలపై కార్మికులకు శిక్షణ అందించాలన్నారు. యంత్రాలలో లీకేజీలు, లోపాలు ప్రాథమిక స్థాయిలో గుర్తించిన వెంటనే భారీ స్థాయి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పూర్తి స్థాయిలో దానిని సరిచేసి సమస్య పరిష్కారించాలన్నారు. జిల్లా స్థాయి కమిటీ పరిశ్రమలలో నిర్వహించిన సేఫ్టీ ఆడిట్ లో గుర్తించిన అంశాలపై జారీ చేసిన నోటీసుల ప్రకారం యాజమాన్యలు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమలలో ఎలాంటి అవాంతర పరిస్థితులు ఏర్పడినపుడు కార్మికులు అప్రమత్తమయ్యేందుకు అలారం వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రత ప్రమాణాలను, ముందస్తు భద్రత చర్యలను పాటిస్తూ ప్రమాదరహిత వాతావరణంలో యాజమాన్యలు పరిశ్రమల కార్యకలాపాలు కొనసాగిస్తూ జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు ఆర్ వెంకటరావు, అడిషనల్ ఎస్పీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ ఎం శ్రీనివాసులు, పీసీబీ ఈఈ సుధా, పాల్గొన్నారు.

# ఈనెల 31 తేదీన పెడనలో నిర్వహిస్తున్న న్యాయ సేవ శిబిరానికి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సజావుగా పూర్తి చేయాలి



మచిలీపట్నం, తెలంగాణ ముచ్చట్లు : ఈనెల 31 తేదీన పెడనలో నిర్వహిస్తున్న న్యాయ సేవ శిబిరానికి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సజావుగా పూర్తి చేయాలని జిల్లా న్యాయ సేవా సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య జిల్లా అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం నగరంలోని న్యాయస్థానాల సముదాయంలోగల న్యాయ సేవా సదన్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి జి శ్రీదేవి తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి నూతన న్యాయ సేవా శిబిరం ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నూతన విధానంలో న్యాయ సేవా శిబిరాన్ని ఈనెల 31వ తేదీన ఉదయం 10 గంటలకు పెడన మండలం నందమూరు గ్రామంలోని వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా గంజాయి వంటి మత్తుమందు వాడకం రాను రాను ఎక్కువైందని పాఠశాల విద్యార్థుల వద్దకు చేరుతుందన్నారు. దీనిని నివారించడంతోపాటు బాధితులకు న్యాయ సేవలు అందించడం, ఆ మత్తుమందు ముప్పు నిర్మూలన, సీనియర్ సిటిజనులకు గల హక్కులు, ప్రయోజనాలు, న్యాయ సేవలు అనే అంశాలపై ప్రధానంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యకలాపాలను వివరిస్తామన్నారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను, వాటి ప్రయోజనాలను వివరిస్తూ సంబంధిత ప్రభుత్వ శాఖలు ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దరఖాస్తు పత్రాలు, కరపత్రాలు, బ్రోచర్లు పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ శిబిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి పాల్గొంటారన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అగ్ని ప్రమాదాలు నియంత్రించడానికి అవసరమైన అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వేదిక వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య పరీక్షలు చేసి కావాల్సిన మందులు ఇచ్చేందుకు వీలుగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# సినిమా న్యూస్



## అందంతో తడాఖా చూపిస్తున్న ముద్దుగుమ్మ



తమిళ బ్యూటీ ఆండ్రియా జెరేమియా మోడల్ గా, హీరోయిన్ గా, సింగర్ గా అలరించి మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంది. తమిళంలో పలువరు స్టార్ హీరోలకు జోడీగా నటించిన ఈ అమ్మడు ఇతర భాషల్లో కూడా నటించింది. తెలుగు లో ఆండ్రియా తడాఖా సినిమాలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమాలో మరో హీరోయిన్ గా తమన్నా నటించడం వల్ల ఆండ్రియాకు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు అనేది కొందరి అభిప్రాయం. అందుకే తెలుగు లో ఆండ్రియా కి ఎక్కువ ఆఫర్లు రాలేదని, దాంతో ఆమె తమిళంకే పరిమితం అయ్యిందని సినీ విశ్లేషకులు అంటూ ఉంటారు. తెలుగు లో ఆండ్రియా నటించకున్నా కూడా ఆమె నటించిన పలు సినిమాలు తెలుగు లో డబ్ అయ్యాయి. తడాఖా సినిమాతో మెప్పించలేక పోయినా కూడా హీరోయిన్ గా తమిళ సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరించింది. తెలుగు నుంచి ఒకటి రెండు ఆఫర్లు వచ్చినా కూడా సున్నితంగా వాటిని తిరస్కరించిందని సమాచారం. హీరోయిన్ గా ఏడాదికి మూడు నాలుగు సినిమాలకు మించి చేస్తున్న ఆండ్రియా సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా సందడి చేస్తూ ఉంటుంది. నెట్టింట ఈమె రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్స్టాగ్రామ్ లో దాదాపుగా 3.5 మిలియన్ ల ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఆండ్రియా తాజాగా మరో అందమైన ఫోటోను షేర్ చేసింది. మెరూన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చీరను విభిన్నంగా కట్టి ఆకట్టుకున్న ఆండ్రియా మరోసారి ఈ ఫోటోలతో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నడుము అందం చూపిస్తూ థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తున్న ఆండ్రియా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ స్థాయిలో అందంగా ఉన్న ఆండ్రియాకు తెలుగు లో దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు, రావాల్సిన ఆఫర్లు రాలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## క్యూట్ బ్యూటీ హాట్ భంగిమల్లో!



అవ్ నీత్ కౌర్ ట్రెండింగ్ లోఉన్న పేరు ఇది. నటనతో సత్తా చాటుతుంది. కుర్రకారు గుండెల్లో లయలు మ్రోగించడంలోనూ అమ్మడు ముందుంటుంది. తక్కువ సమయంలోనే ఫేమస్ అయిన బ్యూటీ. అమ్మడు మంచి డాన్సర్ కూడా. టీవీ రంగం నుంచి సినిమాలకు ప్రమోట్ అయిన బ్యూటీ. దీంతో ఆరంభంలోనే అన్నింటా రాటు దేలింది. సోషల్ మీడియాలో సైతం అంతే యాక్టివ్ గా ఉంటుంది. అవ్నీత్ కౌర్ మోడ్రన్ ఔట్ ఫిట్ లో దర్శనిమవ్వడంలోనూ ముందుంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో కుర్రాళ్ల హార్ట్ బీట్ పెంచేస్తుంటుంది. తాజాగా అమ్మడు మరికొన్ని కొత్త ఫోటోలతో నెట్టింట్లోకి వచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా వివిధ భంగిమల్లో అవనీత్ అలరించిన వైనానికి ఫిదా కావాల్సిందే. వైట్ కలర్ ఫ్లోరల్ దుస్తుల్లో అమ్మడు అగ్గి రాజేసే భంగిమల్నే ఎంపిక చేసుకుంది. నేలపై పడుకుని అమ్మడు తనలో విరహావేదనని చెప్పకనే చెప్పింది. ముఖంపై స్పాట్ లైట్ తో రకరకాల ఎక్స్ ప్రెషన్స్ తో అలరిస్తుంది. అయితే ఈ ఎంపికపై ఎలాంటి యాక్సరసీస్ చూజ్ చేసుకోలేదు. క్లీన్ బాడీ బ్యూటీనే హైలైట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అవనీత్ బ్యూటీకి యువత ఫిదా అవుతుంది. తమదైన శైలి కామెంట్లతో ఆకట్టుకుంటున్నారు. అవనీత్ కౌర్ హిందీ టెలివిజన్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చింది. మర్దానీలో మీరా పాత్రతో టికు వెడ్స్ షేరులో టికు పాత్రలతో బాగా పాపులరైంది. చంద్ర నందినిలో చారుమతి..అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హోగా చిత్రాలతోనే ప్రేక్షకుల్ని అలరించింది. ఇటీవలే లవ్ కీ అరేంజ్ మ్యారేజ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం లవ్ ఇన్ వియత్నాంలో నటిస్తోంది. ఇంతకీ అమ్మడి వయసెంతో తెలుసా? అంటే కేవలం 22 మాత్రమే.

## అరియానా..
## పర్ఫెక్ట్ నడుముతో స్టన్నింగ్ లుక్స్



తెలుగులో గ్లామరస్ యాంకర్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్న ముద్దుగుమ్మ అరియానా గ్లోరి. ఈ అమ్మడు యుట్యూబ్ ఛానల్స్ లో న్యూస్ యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసి ఆ తరువాత సెలబ్రెటీలని ఇంటర్వ్యూలు చేసింది. అలా రామ్ గోపాల్ వర్మని ఇంటర్వ్యూ చేసి ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. రామ్ గోపాల్ వర్మ అరియానా అందాన్ని ప్రశంసించడంతో లైమ్ లైట్ లోకి వచ్చింది. దాంతో తెలుగు బిగ్ బాస్ షోలో పార్టిసిపేట్ చేసే ఛాన్స్ ని అరియానా అందుకుంది. రెండు సార్లు బిగ్ బాస్ షో లో పార్టిసిపేట్ చేయడమే కాకుండా దానికి రిలేటెడ్ గా ప్రసారం అయిన టాక్ షోకి అరియానా హోస్ట్ గా చేసింది. తద్వారా ఈ బ్యూటీకి తెలుగునాట విశేషమైన ఇమేజ్ వచ్చింది. బుల్లితెర రియాలిటీషోలలో కూడా అరియానా సందడి చేసింది. ఇలా ఈ అమ్మడు సెలబ్రెటీగా స్టార్ యాంకర్ గా మారిపోయింది. ప్రస్తుతం తెలుగులో ఉన్న హాట్ యాంకర్స్ లలో అరియానా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని సొంతం చేసుకొని దూసుకుపోతోంది. అడపాదడపా సినిమాలలో కూడా అరియానా నటిస్తోంది. ఈ ఏడాది అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఆ ఒక్కటి అడక్కు సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్ లో అరియానా నటించింది. హీరోయిన్ రేంజ్ క్యారెక్టర్ మాత్రం అరియానాకి లభించడం లేదు. కానీ అందంతో హీరోయిన్స్ కి ఈ అమ్మడు పోటీ ఇస్తోంది. ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉండే ఈ ముద్దుగుమ్మ రెగ్యులర్ గా హాట్ ఫోటోషూట్ లతో సందడి చేస్తూ ఉంటుంది. ట్రెడిషనల్, వెస్టన్ అవుట్ ఫిట్ లతో అరియానా అందరిని ఎట్రాక్ట్ చేస్తోంది.

## కళావతి మెచ్చిన గ్రే అందంలో ఓ మెరుపులా!



కీర్తీ సురేష్ ఆన్ స్క్రీన్ పై గ్లామర్ డోస్ పెంచిన సంగతి తెలిసిందే. పాత్ర పరంగా ఎంత వరకూ నటించాలో? అంతవరకూ పూర్తిగా న్యాయం చేస్తుంది. మునుపటిలా మడికట్టుకుని కూర్చుంటే వచ్చే అవకాశాలు రావని మారిందా? దర్శకుల ఒత్తిడి కారణమా? అన్నది పక్కన బెడితే మార్పు తో కొత్త అవకాశాలు బాగానే అందు కుంటుంది. కొంతవరకూ తనలో ఛేంజోవర్ ప్రోఫెషనల్ గా కలిసొచ్చింది. కానీ ఆఫ్ ది స్క్రీన్ మాత్రం అమ్మడు రూల్స్ ఎక్కడా బ్రేక్ చేయడం లేదు. ఫరిది దాటి గ్లామర్ షో చేస్తు న్నట్లు ఇంతవరకూ ఎక్కడా దొరకలేదు. నెట్టింట షేర్ చేసే ఫోటోల్లో తన కట్టుబాట్లను మాత్రం తూచ తప్పకుండా పాటిస్తూనే ఉంది. అందాలు కనిపించే డ్రెస్ లకంటే డ్రెస్ తోనే అందం తీసుకొచ్చే పాలసీతో ముందుకెళ్తుంది. ఆఫ్ ది స్క్రీన్ లో స్కిన్ షో...క్లీవేజ్ షో వంటి వాటికి తొలి నుంచి దూరంగానే ఉంది. ఇప్పటికీ అదే కండీషన్ తో ముందుకెళ్తోంది. తాజాగా అమ్మడు గ్రేకలర్ డిజైన్ సారీలో తళుకులినింది. ఇదిగో ఇక్కడిలా వైట్ అండ్ ఫ్లవర్ కాంబినేషన్ సారీలో అమ్మడు ఎంతో అందంగా ముస్తాబైంది. సారీ మ్యాంచిగా రవిక దరించింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com